గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ. ఏం.ఎస్.రామచంద్రా రావు

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు. 58/2015

ఉత్తర్వు:

సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారు తేది.26-12-2014 నాడు ఓ.ఎస్.నెం.190/2007 లోని ఇ.పి.నెం.76/2012 లో జారీ చేసిన ఉత్తర్వును సవాలు చేస్తూ, ఈ సివిల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేయబడెను

2. ప్రతివాది దాఖలుచేసిన ఇ.పి.సంఖ్య.76/2012 కేసులో రూ.7,59,000/- ఖర్చులతో సహ ఓ.ఎస్.సంఖ్య.190/2007 కేసు పరంగా, రాబట్టుటకు, సీనియర్ సివిల్ జడ్జి, తణకు వారిచ్చిన డిక్రీని అనుసరించి, సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారు, వివాదాస్పద విక్రయ నోటీసును జారీ చేసిరి.

3. పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ బి.ఎస్.ఎన్. నాయుడు ఈ విధముగా వాదించిరి. ఓ.ఎస్.సంఖ్య.190/2007 కేసులో తేది.16-02-2012 నాడు జారీ చేసిన డిక్రీకి వ్యతిరేకముగా, ఏప్రిల్ 2015లో జిల్లా కోర్టు,తణకునందు అప్పీలును దాఖలు చేసెనని, దానిలో అప్పీలు వేయుటలో జరిగిన ఆలస్యమును మాఫీ చేయవలెనని, అట్టి కోర్టువారు డిక్రీ అమలు చేయటను ఆపివేయాలని కోరినట్లు పేర్కొనిరి.

4. ప్రతి తరపు న్యాయవాది శ్రీ.ఇ.పూర్ణచంద్ర రావు అట్టి మనవిని వ్యతిరేకించెను అతడు ఈ విధముగా వాదించెను:- 2004 సంవత్సరము నాటి వ్యవహారమునకు సంబంధించి,2007 సంవత్సరములో సూట్ దాఖలు చేసిరి. అట్టి సూటును విచారించిన పిమ్మట తేది.16-02-2012 నాడు డిక్రీని జారీ చేసిరి. పిటిషనర్ అట్టి డిక్రీకి వ్యతిరేకముగా ఏప్రిల్ 2015 సంవత్సరములో అప్పీలును దాఖలు చేసెను. అప్పీలేట్ కోర్టులో స్టే ఉత్తర్వులు పొందకుండా, జారీ చేయబడిన డిక్రీ అమలును ఆపు చేయాలని, పిటిషనర్ కోరుట, చెల్లదు.

5. ప్రతివాది యొక్క న్యాయవాది వాదనలో ఆమోదించదగ్గ సమర్పణ ఉన్నదని నేను గమనించితిని.పిటిషనర్ తరపు న్యాయవాది,ప్రామిసరీ నోట్ ఆధారముగా దాఖలు చేయబడిన సూట్ ఓ.ఎస్.190/2007లో డిక్రీని జారీ చేసిరని అట్టిది నకిలీ డాక్యుమెంట్ అని వాదించిననూ, అట్టి తీర్పుకు వ్యతిరేకముగా అప్పీలును వేసి, అట్టి వాదనను విన్పించాలనీ, డిక్రీ అమలు ప్రక్రియను ఆపాలని ఎక్జిక్యూటింగ్ కోర్టులో వాదించరాదని, ఎందుకంటే ఎక్జిక్యూటివ్ కోర్టు డిక్రీని అమలు చేయకుండా వెనుకకు వెళ్ళి లేదని నా అభిప్రాయము.2004వ సంవత్సరములో సొమ్మును అప్పుగా తీసుకొనినట్లుగా చెప్పబడినది మరియు 2012వ సంవత్సరములో డిక్రీ జారీ చేయబడినది. కావున పిటిషనర్ డిక్రీ అమలును ఆపుటకు, అతడు అట్టి డిక్రీకి వ్యతిరేకముగా అప్పీలును దాఖలు చేసినాడనీ, అది కూడా డిక్రీ జారీ చేసిన మూడు సంవత్సరముల తర్వాత, అట్టి అప్పీలును దాఖలు చేసినాడని మనవి చేసిననూ, డిక్రీని అమలు కాకుండా ఆపుట ఆమోదించబడదు.

6. అందువలన, ఈ రివిజనులో నేను ఎలాంటి యోగ్యతను గమనించలేదు. ఆ ప్రకారమే కొట్టి వేయబడెను. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

7. కొనసాగింపుగా, ఇతర పిటిషన్లు పెండింగ్ లో ఉంటే, అవి పరిష్కరించబడతాయి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _న్యాయమూర్తి ఎం.ఎస్.రామచంద్ర రావు

తేదీ: 01-09-2015

వివిస్వి